# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.19.03.2018.**

## ఏ.టి.యమ్‌ల వద్దకు వచ్చు ఏ.టి.యమ్ పరిజ్ఞానం లేని మగవారిని మరియు మహిళలను టార్గెట్‌గా చేసుకుని నగదును దొంగిలించే నిందితుని అరెస్ట్

***అతని వద్ద నుండి సుమారు రూ.1 లక్ష 60 వేలు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.19.03.18న ఒన్‌టౌన్, వస్త్రలత, ఏ.టి.ఎమ్ దగ్గర నిందితుడిని గుర్తించి అదుపులోనికి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు 2016 సంవత్సరం నుండి విజయవాడ నగరంలోని వివిద పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 13 ఏ.టి.యమ్‌ల వద్ద హెల్‌మెట్‌ను దరించి సంచిరిస్తూ ఏ.టి.ఎమ్ పరిజ్ఞానం లేని మగవారిని మరియు మహిళలను టార్‌గెట్ చేసుకుని వారికి సహాయం చేస్తున్నట్లుగా నటించి వారి కార్డులను మార్చి వారి నుండి ముందుగా పిన్ నెంబర్‌ను తెలుసుకుని ఏటియమ్‌లలో నగదును దొంగిలిస్తు పోలీసులకు దొరకుండా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని ఆదునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అరెస్ట్ చేసి అతని వద్దనుండి రూ.1 లక్ష 60 వేలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>నిందితుల వివరాలు:</u>**

**1) విజయవాడ, కృష్ణలంకకు చెందిన సూరు తిరుమల రావు(19)**

విచారణలో...పై నిందితుడు సేల్స్ రిప్రిజెంటివ్‌గా పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తు చెడు వ్యవసనాలకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో శిరస్త్రాణము దరించి ఏ.టి.యమ్‌ల వద్ద నిలబడి అక్కడకు వచ్చే ఏ.టి.ఎమ్ పరిజ్ఞానం లేని మగవారిని మరియు మహిళలను టార్‌గెట్ చేసుకుని వారికి సహాయం చేస్తున్నట్లుగా నటిస్తూ వారి కార్డును మార్చి వారిని ఏమార్చి వారి పిన్ నెంబర్‌ను ముందుగా తెలుసుకుని వారికి డబ్బులు డ్రాచేసి ఇచ్చి వారు వెళ్ళిన తరువాత వారి దగ్గర మార్చిన ఏ.టి.యమ్ కార్డు ద్వారా నగదును డ్రాచేసుకుని అక్కడ నుండి ఉడాయిస్తాడు.

ఈ క్రమంలో నిందితుడు విజయవాడ నగరంలోని వివిద ఏ.టి.యమ్‌లో నేరం చేసిన విదానాన్ని సి.సి.ఎస్ పోలీసు వారు అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఏ.టి.యమ్‌లోని సీసీ టివి నిడివిని పరిశీలించి నిందితుడిని గుర్తించడమైనది.

ఈ నేపథ్యంలో ది.19.03.18న ఒన్‌టౌన్, వస్త్రలత, ఏ.టి.ఎమ్ దగ్గర నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసి, అతని వద్దనుండి రూ.1 లక్ష 60 వేలు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--